


# కరపత్రం

SINCE 2014

ఆదివారం ఏప్రిల్ 20 2025 సంపుటి :0 సంచిక :188 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4

# అభివృద్ధిలో ప్రపంచంతో తెలంగాణ పోటీ



- ఢిల్లీ పరిస్థితులు చూసి గుణపాఠం తెచ్చుకోవాలి
- మూసీరివర్ ఫ్రంట్ అభివృద్ధికి కొందరు అడ్డు
- జపాన్ తెలుగు సమాఖ్య సదస్సులో సీఎం రేవంత్



**ఢిల్లీ పరిస్థితిని చూసి మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం లేదా?: సీఎం రేవంత్‌రెడ్డి**

తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 2లో

అభివృద్ధిలో ప్రపంచంతోనే తెలంగాణ పోటీ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్.. శనివారం జపాన్ తెలుగు సమాఖ్య కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధిలో జపాన్‌లోని తెలుగు వారు భాగం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో ప్రగతి సాధించామని.. రాష్ట్రంలో త్వరలోనే డ్రై పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. టోక్యోలో రివర్ ఫ్రంట్‌ను పరిశీలించామన్నారు. మూసీనది ప్రక్షాళనకు కొందరు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఢిల్లీ పరిస్థితి చూసి మనం గుణపాఠం నేర్చుకోవాలన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకమని పేర్కొన్నారు.

పేజి 2లో




## ఓ చిన్నారి కథ విని.. కన్నీళ్లు పెట్టుకున్న హరీష్ రావు..

సిద్దిపేట : ముక్కుపచ్చలారని ఓ చిన్నారి కథ విని మాజీ మంత్రి హరీశ్‌రావు భావోద్వేగానికి లోనయ్యారు. తండ్రి చనిపోయినా కష్టపడి చదువుతున్న ఆ చిన్నారి కథ విని కన్నీళ్లు పెట్టుకున్నారు.

సిద్దిపేటలో స్కూల్ విద్యార్థులకు 'భద్రంగా ఉండాలి.. భవిష్యత్‌లో ఎదగాలి' అనే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పేజి 2లో


## కాంగీ కాకుల్లారా.. ఆ రోజు మిగిలేది కేవలం రేవంత్ రెడ్డినే..

హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిప్పులు చెరిగారు. చెన్నూరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ వాల్ రైటింగ్స్‌ను చెరిపేయడంపై ఆర్ఎస్పీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పేజి 2లో



## చర్యలు అందరిపైనా.. తనపైనేనా

**మరోమారు స్మితా సబర్వాల్ పోస్ట్**



తెలంగాణ రాష్ట్రంలో కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ విషయంలో ప్రభుత్వం తీరును ప్రతిపక్ష పార్టీలు సహా పలువురు ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు ఎండగడుతున్నారు. ఈ వ్యవహారంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ కు తెలంగాణ పోలీసులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. పోలీసులు పంపిన నోటీసులపై స్మితా సబర్వాల్ తాజాగా స్పందించారు. గచ్చిబౌలి పోలీసులకు తాను పూర్తిగా సహకరించినట్లు- చెప్పారు. పేజి 2లో

## భాజపాతో కేటీఆర్ లోపాయికారీ ఒప్పందం: మహేశ్‌కుమార్ గౌడ్




హైదరాబాద్: కేసుల నుంచి తప్పించుకునేందుకే భాజపాతో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. అక్రమాలపై చర్యలు తీసుకోకూడదనే ఉద్దేశంతోనే మోదీకి కేటీఆర్ దాసోహమయ్యారని ఆరోపించారు. భారాస బలహీనత వల్లే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాలేదని, పదేళ్లపాటు మోదీ తీసుకున్న నిర్ణయాలన్నింటికీ ఆ పార్టీ మద్దతిచ్చిందని అన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భారాస నాయకురాలు కవితను మద్యం స్కామ్ నుంచి కాపాడుకోవడానికి భాజపాకి ఊడిగం చేశారని దుయ్యబట్టారు. భాజపాకి కట్టు బానిసలా కేటీఆర్ పని చేస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపాని గెలిపించాలని ఆయన తాపత్రయ పడుతున్నారని విమర్శించారు. పేజి 2లో

## బలం లేదు కాబట్టే అభ్యర్థిని పోటీలో పెట్టలేదు: కేటీఆర్




- హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికకు భారాస దూరం
- బలం లేనందున అభ్యర్థిని నిలుపలేదన్న KTR
- విప్ జారీ చేస్తామన్న పార్టీ
- కేసీఆర్ పార్టీ వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యం
- అసెంబ్లీ ఓటమికి కారణం: చేసినవేమీ చెప్పలేకపోవడమే
- భారాస గ్రాఫ్ 17 నెలల్లో పెరిగింది
- ప్రభుత్వం భూములపై అరాచకాలు చేస్తోంది
- భాజపా ఎంపీలు కాంగ్రెస్‌ను విమర్శించరు

హైదరాబాద్: హైదరాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్‌కు భారాస దూరంగా ఉంటుందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన గ్రేటర్ హైదరాబాద్ భారాస నేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. బలం లేదు కాబట్టే అభ్యర్థిని పోటీలో పెట్టలేదని చెప్పారు. ఎన్నికకు హాజరు కావద్దని పార్టీ తరఫున విప్ కూడా జారీ చేస్తామని చెప్పారు. పేజి 2లో

## అమాయక యువతులతో వ్యభిచారం

గుట్టురట్టు చేసిన పోలీసులు



2లో

## దుండగుల కాల్పుల్లో భారతీయ యువతి మృతి



2లో

## వడదెబ్బకు ఉపాధికూలీ మృతి



2లో

## భూభారతి అవగాహన సదస్సులో ప్రోటోకాల్ రగడ.. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు



2లో

కరపత్రం
తెలుగు దిన పత్రిక
ఆదివారం ఏప్రిల్ 20 2025

# సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి

## - సీపీ సాయి చైతన్య

**నిజామాబాద్ ప్రతినిధి కరపత్రం ఏప్రిల్ 19 :**






నిజామాబాద్ సీపీ సాయి చైతన్య అధికారులకు సూచించారు. జిల్లాలోని రుద్రూర్ కోటగిరి, వర్ని పోలీస్ స్టేషనులను శనివారం పోలీస్ కమిషనర్ సాయిచైతన్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్లను మొత్తం కలియ తిరిగి పోలీస్ స్టేషన్ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. రిసిప్షన్ సెంటర్ల పనితీరును కంప్యూటర్ సిబ్బంది పనితీరును క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. 55 విధానం అమలు చేస్తున్నారా లేదా అడిగి తెలుసుకొని మొత్తం చూసారు. )వాహనాల పార్కింగ్ పరిశీలించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ప్రధానంగా ఎక్కువ ప్రమాదాలు ద్విచక్ర వాహనాదారులకు జరుగుతున్నందున, తప్పనిసరి హెల్మేట్ ధరించి ప్రయాణం చేయాలని సూచించారు. గంజాయి నిర్మూలనకు అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగిందని, ఎవరయిన గంజాయికి బానిస అవుతే వారికి కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు దాని నిర్మూలనకు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.సైబర్ మోసగాండ్ల నుండి ప్రజలు మోసపోకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. గెమింగ్ అప్ ల పట్ల ప్రజలు మోసపోకుండా ఎప్పటికప్పుడు వారికీ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా బోధన్ ఏసీపీ పి. శ్రీనివాస్, రుద్రూర్ ఎస్ఐ పి. సాయన్న , వర్ని ఎస్ఐ యు. మహేష్, కోటగిరి పీఎస్ సిబ్బంది, పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

# మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలి

**నిజామాబాద్ ప్రతినిధి కరపత్రం ఏప్రిల్ 19 :**





తెలంగాణలో జరిగే 72వ మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి సుజాత డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని ఎన్ ఆర్. భవన్ కోటగల్లి నిజామాబాద్ లో మహిళ,విద్యార్థి,యువజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మిస్ వరల్డ్ అందాల పోటీల వ్యతిరేక వేదిక సందర్భంగా రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి సుజాత, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.గోదావరి, కే.సంధ్యారాణి, ఆకుల అరుణ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు అప్పుగా తెచ్చి తెలంగాణ రాష్ట్రానికి అనవసరమైనటువంటి అందాల పోటీలకు ఖర్చు చేయడం దుర్మార్గమన్నారు. అందంగా ఉంటే ఆత్మవిశ్వాసం గుర్తింపు వస్తాయని అదే వ్యక్తిత్వమని అందాల పోటీల్లో ప్రచారం చేయడం స్త్రీ జాతికి అవమానకరమన్నారు. కార్పొరేటు వ్యాపారం కొరకు స్త్రీని అంగట్లో సరుకుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయడం నీచమైన పని అన్నారు. భారతదేశంలో స్త్రీని దేవతల కొలిచే సంస్కృతి ఉందని, అటువంటి సంస్కృతి కాపాడుతున్నామని బిజెపి ప్రభుత్వం మిస్ వరల్డ్ అందాల పోటీలు తెలంగాణలో జరుగుతూ ఉంటే ఏమాత్రం వ్యతిరేకించకుండా నిశ్శబ్దంగా ఉండడం దేనికి సంకేతన్నారు. మహిళలలను మరింత లైంగిక హింసకు గురి చేయడానికే తప్ప ఇంకోటి కాదన్నారు. భారతీయ మహిళ స్త్రీల గౌరవం భంగపరిచే కార్యక్రమం జరుగుతుంటే విశ్వహిందూ పరిషత్,బజరంగ్ దళ్ సంస్థలు మౌనంగా ఎందుకు ఉన్నారన్నారు. అందుకే ఏ రాజకీయ పార్టీ అయినా పెట్టుబడిదారులతో కలిసి ప్రజలను దోపిడీకి చేయడం జరుగుతుందన్నారు. ప్రగతిశీల ఆలోచనలతో తెలంగాణలో జరిగే 72వ మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయుటకై కలిసికట్టుగా తెలంగాణ ప్రజానీకం ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్, స్త్రీ విముక్తి మహిళా సంఘం నాయకులు పోసాని,అనసూయ, ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు సత్యక్క, నాగమణి,సవిత, సంజన,అమూల్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి,ట్రేడ్ యూనియన్ నాయకులు శివరాజు పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శులు డాక్టర్ కర్క గణేష్, జన్నారపు రాజేశ్వర్,సతీష్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసుల దాడులు

## - రూ.17060 నగదు, 5 సెల్ ఫోన్ లు స్వాధీనం



**కోరుట్ల కరపత్రంఏప్రిల్ 19 :**
కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామ శివారులో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై సీసీఎస్ పోలీసులు దాడి చేసి 5 గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 17,060 నగదు, 5 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ... జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ఆదేశాలతో అక్రమ,అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి,పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ తనిఖీలో కానిస్టేబుల్ లు రమేష్, వినోద్, ఆఫ్రోజ్ కమలాకర్ పాల్గొన్నారు.

# ఓ చిన్నారి కథ విని.. కన్నీళ్లు పెట్టుకున్న హరీష్ రావు..

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఓ చిన్నారి మాట్లాడుతూ.. నా పేరు సాత్విక.. నేను ఇక్కడికి రావడానికి మా అమ్మే కారణం.. నేను సెకండ్ క్లాస్‌లో ఉన్నప్పుడు మా నాన్న చనిపోయాడు. అప్పట్నుంచి మా అమ్మే నన్ను మంచిగా చూసుకుంటుంది. కానీ నేనే ఊరికే తిడుతుండేదాన్ని. నేను ఇప్పట్నుంచి మా మమ్మీని మంచిగా చూసుకుంటాను. మా మమ్మీకి మంచి పేరు తీసుకువస్తాను. ధన్యవాదాలు అని ఆ చిన్నారి వలవలా ఏడ్చేసింది.
ఇక ఆ చిన్నారి చెప్పిన మాటలకు.. హరీశ్‌రావు కూడా కన్నీరు పెట్టుకున్నారు. సాత్వికను దగ్గరకు చేరదీసి ఏడ్వొద్దని చెప్పారు. తన పక్కన కూర్చోబెట్టుకుని ఆ పాపను ఓదార్చారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. అమ్మానాన్నల గౌరవాన్ని తమకు అర్థమయ్యేట్టు చెప్పి, వాళ్ల విలువ తెలిసేటట్టు చెప్పి, మనందరికి కళ్లు తెరిపించినటువంటి పిల్లలను చప్పట్లతో అభినందించాలి. ఈ పిల్లల బాధలు విని ప్రతి ఒక్కరూ రియలైజ్ కావాలి. తల్లిదండ్రుల యొక్క విలువ ఏంటో అర్థమైందని అనుకుంటున్నా.. ఐ లవ్ మై పేరెంట్స్, ఐ లవ్ మై టీచర్స్ అని ప్రామిస్ చేయండి.. జీవితాంతం తల్లిదండ్రులు, టీచర్లను ప్రేమించాలి. అమ్మ కంటే మంచి కోరుకునే వారు ఈ భూమ్మీద ఎవరూ ఉండరు. ఫోన్లు చూస్తూ టైమ్ వేస్ట్ చేయొద్దు. అమ్మ మాట వినండి.. గౌరవించండి.. ఇవాళ్టి నుంచి మీ అందరిలో మార్పు వస్తుందని ఆశిస్తున్నా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# కాంగీ కాకుల్లారా.. ఆ రోజు మిగిలేది కేవలం రేవంత్ రెడ్డినే..

మొదటిపేజీ తరువాయి

రేవంత్ రెడ్డి సూచన మేరకు మున్సిపల్ అధికారులు వాల్ రైటింగ్స్‌ను చెరిపేయడం సరికాదన్నారు. అధికారుల అత్యుత్సాహంపై ఆర్ఎస్పీ మండిపడ్డారు.
కాంగీ కాకుల్లారా.. మీరెన్ని కుట్రలు చేసినా, ఏప్రిల్ 27న మొత్తం తెలంగాణ వరంగల్లో ఉండబోతున్నది. ఆ రోజు మిగిలేది కేవలం రేవంత్ రెడ్డి ఆయన అసిస్టెంట్లు మాత్రమే. గాంధీ భవన్‌లో మా సభ లైవ్ చూస్తూ చక్కగా కాలక్షేపం చేసుకోండి అని ఆర్ఎస్పీ కాంగ్రెస్ నేతలకు సూచించారు.

# దుండగుల కాల్పుల్లో భారతీయ యువతి మృతి

మొదటిపేజీ తరువాయి

కెనడాలో భారతీయుల వరుసగా హత్యకు గురవుతున్నారు. ఒట్టావా సమీపంలోని రాక్‌లాండ్ ప్రాంతంలో ఓ భారతీయుడు కత్తి పోట్లకు గురై మృతి చెందిన విషయం మరువక ముందే మరో భారతీయురాలు కాల్పుల్లో మృతి చెందింది. భారత కాన్సులేట్ తెలిపిన వివరాల ప్రకారం.. హమిల్టన్‌లోని కాలేజీలో చదువుతున్న హర్‌సిమ్రత్ రంధవా ఓ దుండగుడు కాల్పులో మృతి చెందింది. రంధవా బస్టాప్ వద్ద వేచి ఉండగా.. రెండు కార్లలో వచ్చిన ఇద్దరు దుండగులు ఒకరిపై ఒకరు కాల్పులు జరుపుకున్నారు. అయితే, అందులోని ఓ బుల్లెట్ మిస్ అయ్యి రంధవాకు తగిలింది. ఘటనపై సమాచారమందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని, బాధితురాలిని ఆసుపత్రికి తరలించారు. అయితే, ఆమె అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు- వైద్యులు ధ్రువీకరించారు. హర్‌సిమ్రత్ రంధవా మతిపై భారత కాన్సులేట్ దిగ్భ్రాం÷-రతి వ్యక్తంచేసింది. మృతురాలి కుటు-ంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని, అవసరమైన సాయం అందిస్తామని హామీ ఇచ్చింది.

# వడదెబ్బకు ఉపాధికూలీ మృతి

మొదటిపేజీ తరువాయి

వడదెబ్బతో ఉపాధి కూలీ మృతి చెందిన ఘటన వైఎస్ఆర్ కడప జిల్లా సింహాద్రిపురం మండలంలోని గురజాలలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఉపాధి కార్మికుడు బోరెడ్డి ఓబుల్ రెడ్డి(50) రోజులాగే అందరితోపాటు ఉపాధి పనులకు వెళ్లారు. ఎండకు తాళలేక పని చేస్తూ ఒక్కసారిగా కుప్పకూలి చనిపోయారు. తోటి కార్మికులు ఆయనను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించాగా.. వడదెబ్బతో మృతి చెందినట్లు- వైద్యులు తెలిపారు. ఓబుల్ రెడికి భార్య ఈశ్వరమ్మతో పాటు- కుమారులు ఉన్నారు. విషయం తెలుసుకున్న ఏపీవో జయ భారతి, ఈసీ శ్రీనివాసరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మృతుని కుటుంబానికి ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

# భూభారతి అవగాహన సదస్సులో ప్రోటోకాల్ రగడ.. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు

మొదటిపేజీ తరువాయి



జోగులాంబ గద్వాల : జోగులాంబ గద్వాల జిల్లాలో మరోసారి కాంగ్రెస్ వర్గీయుల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. సాక్షాత్తు మంత్రి ఎదుట మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ వర్గీయులు నిరసన తెలిపారు. ధరూర్ మండల కేంద్రంలో శనివారం భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టంపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు.
కార్యక్రమానికి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా స్టేజీ పైకి గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డిని ఆహ్వానించి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ సరితను ఆహ్వానించకపోవడంతో కార్యకర్తలు ఆందోళన నిర్వహించారు. నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు రవి కార్యకర్తలను బుజ్జగించే ప్రయత్నం చేసినప్పటికీ వారు వినిపించుకోలేదు.
ఎమ్మెల్యే పార్టీ కండువా వేసుకొని స్టేజీపైకి వెళ్లాలని, ఎమ్మెల్యే గో బ్యాక్ అంటూ సరిత వర్గీయులు ఆందోళన చేపట్టారు. ప్రతిసారి తమను అవమానాలకు గురి చేస్తున్నారని తమ గోడును వెళ్లబుచ్చుకున్నారు. సమావేశం మొదలైనప్పటి నుంచి మంత్రి పొంగులేటి మాట్లాడే వరకు కార్యకర్తలు వారి ప్రసంగాలకు అడ్డు తగులుతూనే వచ్చారు.
ఎమ్మెల్యే మాట్లాడే సమయంలో ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పార్టీ కోసం పనిచేసిన వారిని వదిలి అవకాశం కోసం పార్టీలో చేరిన వారిని అందలం ఎక్కించడం ఏంటని మల్లురవిని ప్రశ్నించారు. పోలీసులకు సరిత వర్గీయుల మధ్య కొంతసేపు మాటలు యుద్ధం జరిగింది. ఎట్టకేలకు పోలీసుల వారిని శాంతింప చేసి అక్కడి నుంచి పంపించి వేయడంతో సమస్య సద్దుమణిగింది. అనంతరం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సరితతో మాట్లాడి గొడవకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు .

# అభివృద్ధిలో ప్రపంచంతో తెలంగాణ పోటీ

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ అభివృద్ధిలో అందరి సహకారం అవసరమని.. ప్రపంచంతో పోటీ-పడేలా తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఐటీ-, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకం. తెలంగాణకు పెట్టుబడులు రావాలి.. పరిశ్రమలు పెరగాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం అవసరం. మీ తోడ్పాటు-తో ప్రపంచంతోనే మనం పోటీ- పడొచ్చు. ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోండి. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం మీకు తెలుసని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

# దిల్లీ పరిస్థితిని చూసి మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం లేదా?: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. జపాన్ పర్యటనలో ఉన్న ఆయన.. అక్కడి తెలుగు సమాఖ్య కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. ప్రపంచంతో పోటీ పడేలా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. “టోక్యోలో అభివృద్ధి చేసిన రివర్‌ఫ్రంట్‌ను పరిశీలించాం. మూసీ నది ప్రక్షాళనకు కొంత మంది అడ్డుపడుతున్నారు. దిల్లీ పరిస్థితిని చూసి మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం లేదా? మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకం.
తెలంగాణకు పెట్టుబడులు రావాలి.. పరిశ్రమలు పెరగాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం అవసరం. మీ తోడ్పాటుతో ప్రపంచంతోనే మనం పోటీ పడొచ్చు. ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోండి. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం మీకు తెలుసు” అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

# చర్యలు అందరిపైనా.. తనపైనేనా

మొదటిపేజీ తరువాయి

చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా పోలీసులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చినట్లు- తెలిపారు. ఆ పోస్టును తాను రీపోస్టు చేసినట్లే 2 వేల మంది షేర్ చేసినట్లు పేర్కొన్నారు. వాళ్లందరిపైనా ఇలాంటి చర్య తీసుకుంటారా..? చట్టం అందరికీ సమానమా.. ? ఎంపిక చేసిన వారినే టార్గెట్ చేస్తున్నారా.. అని ప్రశ్నించారు. దీనిపై స్పష్టత కోరినట్లు- స్మితా సబర్వాల్ తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి మార్చి 31న ’హాయ్ హైదరాబాద్’ అనే ట్విట్టర్ హ్యాండిల్ నుంచి పోస్ట్ చేసిన గిబ్లి తరహాలో ఉన్న ఇమేజ్‌ని స్మితా సబర్వాల్ రీటీ-÷-వట్ చేశారు. సేవ్ హైదరాబాద్, సేవ్ హెచ్‌సీయూ బయోడైవర్సిటీ- అని పేర్కొన్నారు. ఆ పోస్టులో మష్రూమ్ రాక్ ఎదుట భారీ సంఖ్యలో బుల్డోజర్లు మోహరించగా, బుల్డోజర్లకు ఎదురుగా నెమలి, జింకలు ఉన్నాయి. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు ఇది ఫేక్ ఫొటో అంటూ అభియోగాలు మోపారు. ఈ మేరకు బీఎన్ఎస్ 179 సెక్షన్ కింద స్మితా సబర్వాల్‌కు పోలీసులు నోటీ-సులు పంపారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే పలువురికి నోటీసులు జారీ చేసిన పోలీసులు విచారణకు పిలుస్తున్నారు.

# బలం లేదు కాబట్టే అభ్యర్థిని పోటీలో పెట్టలేదు: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి




హైదరాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీకి కాంగ్రెస్, భారాస దూరంగా ఉంటున్న సంగతి తెలిసిందే.
“కాంగ్రెస్, తెదేపా, భాజపాను ఎదుర్కొని కేసీఆర్ పార్టీ పెట్టారు. కేసీఆర్ దీక్ష, పోరాటంతోనే తెలంగాణ వచ్చింది. ప్రజలు ఏ పాత్ర ఇచ్చినా భారాస సమర్థంగా పోషిస్తుంది. చేసినవి చెప్పుకోనందుకే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. 17 నెలల్లో భారాస గ్రాఫ్ బాగా పెరిగింది. ప్రస్తుత ప్రభుత్వం హైడ్రా, మూసీ, హెచ్‌సీయూ భూముల పేరుతో అరాచకాలు చేస్తోంది. రాష్ట్ర భాజపా ఎంపీలు కాంగ్రెస్‌ను ఒక్క మాట కూడా అనరు. 17 నెలల్లో తెలంగాణకు భాజపా ఒక్క పైసా పని చేయలేదు. హెచ్‌సీయూ భూములపై మోదీ ఎందుకు విచారణ జరిపించట్లేదు? తెలంగాణ కాంగ్రెస్, భాజపా ఒక్కటే. మతం పేరిట రాజకీయాలను తెలంగాణ ప్రజలు ఆమోదించరు” అని కేటీఆర్ తెలిపారు.

# అమాయక యువతులతో వ్యభిచారం

మొదటిపేజీ తరువాయి

### గుట్టురట్టు చేసిన పోలీసులు

సికింద్రాబాద్ పరిధిలో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠా గుట్టు రట్టు అయ్యింది. రాంగోపాల్‌పేటలోని బాపుబాగ్ కాలనీలో ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠాను పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. ఉద్యోగాల కోసం హైదరాబాద్ వచ్చిన అమాయక యువతులకు మాయమాటలు చెప్పి వ్యభిచారంలోకి దింపుతున్నారు. ఈక్రమంలో సమాచారం అందుకున్న పోలీసులు.. స్వప్న అనే మహిళ యువతులను వ్యభిచారంలోకి లాగుతున్నట్లు గుర్తించారు. దీంతో వ్యభిచారం నిర్వహిస్తున్న ఇంటిపై పోలీసులు దాడులు చేశారు. ముఠా నుంచి ఇద్దరు యువతులను రక్షించారు. ముఠాలోని మహమ్మద్ అవియాస్, హుస్సేన్‌లను పోలీసులు అరెస్టు చేశారు. పరారీలో ఉన్న లడ్డు, స్వప్న కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# వందేళ్ల బంగారం చరిత్ర

- నేటి ధరలో నాడు 0.01%
- వందేళ్లలో బంగారం ధర పెరుగుదల సూచీ చూడండి
- శ్రీమతి రంజని సతీష్, ఎమ్మెస్సీ బీఈడీ. ప్రిన్సిపాల్,దిల్ సుఖ్ నగర్ పబ్లిక్ స్కూల్,వనస్థలిపురం

**బంగారం ధరలు ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకున్నాయి**

ఆర్థిక అస్థిరత మరియు రాజకీయ గందరగోళం ఉన్న సమయాల్లో బంగారాన్ని తరచుగా 'సురక్షితమైన' పెట్టుబడిగా భావిస్తారు.అనేక ప్రముఖ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలలో ద్రవ్యోల్బణం పెరుగుదల, బలహీనపడుతున్న డాలర్ మరియు యుద్ధ బెదిరింపుల వల్ల పెట్టుబడిదారులు బంగారంలోకి నిధులను పంపి ధరను పెంచడానికి కారణమవుతారు.

- ప్రపంచ ఆర్థిక అస్థిరత
- అస్థిరతలో కూడా బంగారమే స్థిరమైనది

అనేక ప్రముఖ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు ఇప్పటికీ ద్రవ్యోల్బణం మరియు మాంద్యం ప్రమాదాలతో పోరాడుతున్నందున. మధ్యప్రాచ్యంలో యుద్ధం మరియు ఇతర ప్రదేశాలలో యుద్ధ బెదిరింపులు పెరుగుతున్నందున, పెట్టుబడిదారులు మరింత జాగ్రత్తగా మారుతున్నారు,

- రక్షణాత్మక ఆస్తిగా బంగారాన్ని ఉపయోగిస్తున్నారు.

బలహీనపడుతున్న డాలర్ ్న బంగారం మరియు USడాలర్ సాధారణంగా విలోమ ధర సంబంధాన్ని కలిగి ఉంటాయి. కేంద్ర బ్యాంకులు, ప్రతి నెలా పెరుగుతున్న అత్యంత అధిక రేటుతో బంగారాన్ని కొనుగోలు చేస్తున్నాయి. US ట్రెజరీలకు విరుద్ధంగా



బంగారంలో కేంద్ర బ్యాంకుల నేతృత్వంలో ఎక్కువ పెట్టుబడులు ఉన్నాయి. US ఫెడరల్ రిజర్వ్ 2025 లో అంచనా వేసిన విధంగా వడ్డీ రేట్లను తగ్గిస్తే, ఇది డాలర్‌ను బలహీనపరచవచ్చు, ఇది బంగారం యొక్క సాపేక్ష విలువలో మరింత పెరుగుదలకు దారితీస్తుంది. తక్కువ వడ్డీ రేట్లు బంగారం వంటి వడ్డీ లేని ఆస్తుల ఆకర్షణను కూడా పెంచుతాయి.

- మార్కెట్ ఊహాగానాలు

ఆర్థిక అనిశ్చితి మరియు డాలర్ బలహీనపడే అవకాశం ఉన్నందున భవిష్యత్తులో లాభాలను అంచనా వేసే పెద్ద పెద్ద సంస్థాగత పెట్టుబడిదారులు ఊహాగానాల ద్వారా కొనుగోళ్లు చేయడం వల్ల బంగారం ధరలు పెరుగుతాయి.

- రిటైల్ కొనుగోలుదారులు కూడా ఈ ధరల పెరుగుదలకు కారణం అవుతారు.

బంగారం ధర పెరుగుదలపై పత్రికలు వార్తలను ప్రచారం చేయడంతో, రిటైల్ కొనుగోలుదారులు లాభాలను కోల్పోతామోననే భయంతో పెట్టుబడి పెట్టడానికి బంగారం పై పెట్టుబడులు పెడతారు.

- ఈ ప్రపంచ పరిణామాలు ఎలా ఉన్నా

మీ పుట్టిన సంవత్సరం, మీ పెళ్లైన సంవత్సరం, మీకు పిల్లలు పుట్టిన సంవత్సరం, మీ పిల్లల పెళ్లిళైన సంవత్సరం, మీరు పదవీ విరమణ చేసిన సంవత్సరం లో బంగారం ధర ఎంత ఉందో చూడండి.

- ఈ రోజు ధర ఎంత ఉందో చూడండి.


మీ మనవళ్లు మనవరాళ్లు పుట్టినప్పుడు వారి పెళ్లిళ్ల సందర్భంగా బంగారం ధర
ఎంత ఉంటుందో ఊహించుకోండి.ముందు తరాల వారి అవసరాలను దృష్టిలో ఉంచుకుని దుబారా ఖర్చులు తగ్గించుకుని కొంచెం కొంచెం బంగారం కొని దాచండి.

**పొదుపు ఎప్పుడూ మంచిదే..**
**ఎందుకంటే ఒక్కో చుక్క నీరే సముద్రమౌతుంది.**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1925. | 18.75 | 1936. | 29.81 | 1946. | 83.87 | 1956. | 90.00 |
| 1926. | 18.43 | 1937. | 30.18 | 1947. | 88.62 | 1957. | 90.00 |
| 1927. | 18.37 | 1938. | 29.93 | 1948. | 95.87 | 1958. | 95.00 |
| 1928. | 18.37 | 1939. | 31.75 | 1949. | 96.18 | 1959. | 102.00 |
| 1929. | 18.43 | 1940. | 36.05 | 1950. | 97.18 | 1960. | 111.00 |
| 1930. | 18.05 | 1941. | 37.43 | 1951. | 98.00 | 1961. | 119.00 |
| 1931. | 18.18 | 1942. | 44.05 | 1952. | 76.81 | 1962. | 119.00 |
| 1932. | 23.06 | 1943. | 51.05 | 1953. | 73.00 | 1963. | 97.00 |
| 1933. | 25.05 | 1944. | 52.93 | 1954. | 77.00 | 1964. | 63.00 |
| 1934. | 28.81 | 1945. | 62.00 | 1955. | 79.0 | 1965. | 72.00 |
| 1935. | 30.81 | | | | | | |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1966. | 84.00 | 1976. | 572.00 | 1986. | 2140.00 | 1996. | 5160.00 |
| 1967. | 102.00 | 1977. | 576.00 | 1987. | 2570.00 | 1997. | 4725.00 |
| 1968. | 162.00 | 1978. | 685.00 | 1988. | 3130.00 | 1998. | 4045.00 |
| 1969. | 176.00 | 1979. | 937.00 | 1989. | 3140.00 | 1999. | 4680.00 |
| 1970. | 184.00 | 1980. | 1330.00 | 1990. | 3200.00 | 2000. | 4400.00 |
| 1971. | 193.00 | 1981. | 1700.00 | 1991. | 3466.00 | 2001. | 4300.00 |
| 1972. | 202.00 | 1982. | 1645.00 | 1992. | 4334.00 | 2002. | 5000.00 |
| 1973. | 278.00 | 1983. | 1800.00 | 1993. | 4140.00 | 2003. | 5600.00 |
| 1974. | 506.00 | 1984. | 1970.00 | 1994. | 4598.00 | 2004. | 5850.00 |
| 1975. | 540.00 | 1985. | 2130.00 | 1995. | 4680.00 | 2005. | 7000.00 |

| | | | |
|---|---|---|---|
| 2006. | 8400.00 | 2016. | 29560.00 |
| 2007. | 10800.00 | 2017. | 29920.00 |
| 2008. | 12500.00 | 2018. | 31730.00 |
| 2009. | 14500.00 | 2019. | 36080.00 |
| 2010. | 18500.00 | 2020. | 48480.00 |
| 2011. | 26400.00 | 2021. | 50000.00 |
| 2012. | 29500.00 | 2022. | 53000.00 |
| 2013. | 29600.00 | 2023. | 60000.00 |
| 2014. | 28734.00 | 2024. | 80000.00 |
| 2015. | 26845.00 | 2025. | 96000.00 |



శ్రీమతి రంజని సతీష్
ప్రిన్సిపాల్
దిల్ సుఖ్ నగర్ పబ్లిక్ స్కూల్

# గాలివాన బాధిత రైతులను పంటలను సందర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే

## - ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి..ఎమ్మెల్యే సంజయ్











**ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి**
కోరుట్ల నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం,ఎర్దండి, కోజన్ కొత్తూర్,కేశవపూర్ మరియు ముత్యంపేట గ్రామాల్లో వడగండ్ల వానతో మరియు ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలతో పంట నష్టం జరిగిన పొలాలను కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ పరిశీలించారు.

- ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ

పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసి రైతన్నలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. నియోజకవర్గంలో వడగండ్ల వానకు తీవ్ర పంట నష్టం జరిగిందని, రైతులు చాలా ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఇప్పటికీ రైతులకు రైతు భరోసా రాలేదు, రుణమాఫీ కాలేదు కాబట్టి కనీసం నష్ట పరిహారమైన ఇచ్చి రైతన్నను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు.జరిగిన నష్టాన్ని వ్యవసాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ రఘునందన్ గారికి ఫోన్ లో వివరించి, రైతులను ఆదుకోవాలని కోరారు.పంట నష్ట వివరాలను సర్వే చేసి వెంటనే ఉన్నతాధికారులకు పంపాలని మండల వ్యవసాయ అధికారులకు విజ్ఞప్తి చేసారు.పంటల భీమా హామీ ఇచ్చి, బడ్జెట్ లో నిధులు కేటాయించి పంటల బీమా చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని, ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని అన్నారు. రైతులకు రైతు రైతుబంధు పడలేదు, రుణమాఫీ కాలేదు పైగా వడగండ్ల వానకు పంట నష్టపోయిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కాబట్టి, రైతులకు ప్రభుత్వం అండగా ఉండాలని ప్రభుత్వాన్ని కోరారు.రైతులు నష్ట పోకుండ పోరాడుతానని, రైతులు ధైర్యంగా ఉండాలని పంట నష్టపోయిన రైతులకు భరోసానిచ్చారు.ఈ పర్యటనలో ఎమ్మెల్యే గారితో పాటు డిఎవో, ఎమ్మార్వో, ఏవో, ఏఈఓ, ఎలక్ట్రిసిటీ అధికారులు, ఇతర అనధికారులు, నాయకులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ ఉపాధ్యాయులను సత్కరించిన ట్రస్మ సభ్యులు

**కరపత్రం బాన్సువాడ ఏప్రిల్ 19**
బాన్సువాడ ట్రాస్మా అసోసియేషన్ సభ్యులుగా ఉండి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించిన శ్యామ్ గౌడ్, మహేందర్ లను శనివారం ట్రాస్మా ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు రాజిరెడ్డి మాట్లాడుతూ ట్రస్మా సభ్యులుగా ఉండి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం ఎంతో అభినందనీయమని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పాశం రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడు సాయిలు, పాల్గున్,షేక్ లడ్డు, యాదగిరి, జగన్, గణేష్, కిరణ్ సంతోష్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చలో వరంగల్ బహిరంగ సభకు కార్యకర్తలు తరలి రావాలి...బారాస నాయకులు షేక్ జుబేర్

**కరపత్రం కోటగిరి ఏప్రిల్ 19**
బిఆర్ఎస్ పార్టీ వజ్రోత్సవ సభ ఈనెల 27న వరంగల్లో జరిగే బహిరంగ సభకు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ అన్నారు. శనివారం కోటగిరి మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలతో ఆయన సమావేశమై వరంగల్ వజ్రోత్సవ సభకు హాజరయ్యే కార్యకర్తల వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కిషన్, సమీర్, నవీన్, దేవేంద్ర, రాజాగౌడ్, గంగారం, ఎజాస్,శ్రీధర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్, కల్తీ కల్లు పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. డి.ఎస్.పి సుబ్బరామిరెడ్డి

- గ్రామాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసిన అధికారులు

**కరపత్రం బాన్సువాడ ఏప్రిల్ 19**
గ్రామాలలో డ్రగ్స్, గంజాయి కల్తీకల్లు పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నార్కోటిక్ డిఎస్పి సుబ్బరామిరెడ్డి, ఎక్సైజ్ పోలీస్ సిఐలు యాదగిరి రెడ్డి, మండల అశోక్ అన్నారు. శనివారం బాన్సువాడ మండలంలోని దేశాయిపేట్,



ఇబ్రహీంపేట్,తాడ్కోల్ గ్రామాలలో డ్రగ్స్ ,గంజాయి, మత్తు పదార్థాలు, కల్తీ కల్లుపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు కల్తీ కల్లు, డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాల వల్ల ప్రజల అనారోగ్యం పాడు చేసుకోవద్దని, గంజాయి, మత్తు పదార్థాలు రవాణా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ యాదగిరి రెడ్డి, సిఐ మండల అశోక్, ఎంపీడీవో బశిరుద్దిన్, డిఎల్పిఓ సత్యనారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు నవీన్ కుమార్, గీత, ప్రశాంతి, ఎక్సైజ్ సిబ్బంది, గ్రామస్తులు హన్మాండ్లు, నారాయణరెడ్డి, శ్రవణ్, బండి సాయిలు యాదవ్, పండరి, నవీన్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే పది రోజులు తెలంగాణాలో మండే ఎండలు

**కరపత్రం బ్యూరో, హైద్రాబాద్**
**- రాబోయే పది రోజులు తెలంగాణలో ఎండలు దంచికొడతాయని వాతావరణ నిపుణులు అంచనా వేశారు.**

**- ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో**
ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఈ ఎండల ప్రభావం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.ఏప్రిల్ 30 వరకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల వరకు నమోదు అవుతాయని హెచ్చరించారు.హైదరాబాద్ నగరంలో 40-42 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యే అవకాశం ఉందన్నారు. అదే సమయంలో అకాల వర్షాలు




కురుస్తాయని పేర్కొన్నారు.ఈ హెచ్చరికతో అందరూ జాగ్రత్తలు పాటించాలని ఆరోగ్య నిపుణుల సలహా.ఎండల్లో తిరుగుతూ అతి చల్లని కూల్ డ్రింక్స్ గానీ, ఐస్ ఎక్కువగా వేసిన ఫ్రూట్ జ్యూస్ గానీ తాగకూడదని చెబుతున్నారు.

**- జాగ్రత్తలు తీసుకోండి**
బయట వేడిగా ఉందని, అతి చల్లని డ్రింక్స్ ఏవి తాగినా వెంటనే శరీరంపై ప్రభావం చూపి కడుపులో తిప్పడం ప్రారంభమవుతుందంటున్నారు.ఇలా ఉష్ణోగ్రతల తారతమ్యాలతో శరీరం అదుపు తప్పి నడుస్తూ పడిపోయే ప్రమాదాలున్నాయని డాక్టర్లు సూచిస్తున్నారు.అతి చల్లని పదార్థాలు సేవించి,వెంటనే వాహనాలు నడిపే వారు శరీరం అదుపు తప్పి ప్రమాదాల పాలయ్యే అవకాశాలుంటాయి అంటున్నారు ఆరోగ్య నిపుణులు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
ఆదివారం ఏప్రిల్ 20 2025

## పోషణ పక్వాడ కార్యక్రమం...




**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**

బోధన్ పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ పద్మ పోషకాహారం పిల్లలకు అందించాల్సిన పౌష్టికాహారం గురించి వివరించారు. గర్భిణీ స్త్రీలలో రక్తహీనత రాకుండా ఉండాలంటే తాజా కూరగాయలు, పండ్లు ఆకుకూరలు, చిరుధాన్యాలు,పాలు సమృద్ధిగా తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆకుకూరలు, చిరు ధాన్యాలను తినడం వల్ల ఆరోగ్యంగా ఉండొచ్చని తెలిపారు. పిల్లలకి బయట జంక్ ఫుడ్ పెట్టొద్దని ఇంట్లో తయారుచేసిన పౌష్టికాహారం మాత్రమే పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విఠల్ రాజు, సూపర్వైజర్ రాధిక, అంగన్వాడీ టీచర్స్, గర్భవతులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ లో 4000ర్యాంక్ సాధించిన అమ్దాపూర్ వాసి...



**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**

బోధన్ మండలంలోని అమ్దాపూర్ గ్రామానికి చెందిన నారాయణ జేఈఈ మెయిన్స్ లో 4000ర్యాంక్ సాధించారు. అమ్దాపూర్ గ్రామానికి చెందిన కాలేవార్ లక్ష్మి నారాయణ ఆర్టీసీ కండక్టర్ కుమారుడు కాలేవార్ సంకీర్త్ నారాయణ మాదాపూర్ లో ఇంటర్ చదువుతూ జెఈఈ మెయిన్స్ పరీక్షలు రాశారు. ఇటీవల విడుదల చేసిన ఫలితాలలో 99.73 శాతంతో ఆల్ ఇండియా ర్యాంక్ 4000 సాధించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అతను ఈ విజయం సాధించడం పట్ల గ్రామానికి చాలా గర్వ కారణమని ఆనందం వ్యక్తం చేశారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు...



- సబ్ కలెక్టర్ వికాస్..

**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**

ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో హెచ్చరించారు. శనివారం బోధన్ పట్టణంలోని బైపాస్ రోడ్ లో వెళ్తున్న ఇసుక టిప్పర్లను నిలిపి సబ్ కలెక్టర్ వికాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వే బిల్లులను పరీక్షించారు. వే బిల్లులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు.

## నేడు బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సభ...

**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**

భారత రాష్ట్ర సమితి రజతోత్సవ మహాసభ ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో నిర్వహిస్తున్న సందర్భంగా నేడు ఉదయం 10 గంటలకు బోధన్ పట్టణంలోని అప్పా ఫంక్షన్ హాల్ లో సన్నాహక సభ ఏర్పాటు చేయడం జరిగిందని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ అధ్యక్షతన చేపడుతున్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విచ్చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బోధన్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

## బహిరంగ సభ గోడ ప్రతులను ఆవిష్కరించిన బారాస నాయకులు



**కరపత్రం బాన్సువాడ ఏప్రిల్ 19**

నసురుల్లబాద్ మండల కేంద్రంలో శనివారం మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జూబేర్ స్థానిక నాయకులతో కలిసి వరంగల్ రజతోత్సవ మహాసభ గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్లో నిర్వహించే పార్టీ 25 సంవత్సరాల రజతోత్సవ బహిరంగ సభను కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నర్సింలు గౌడ్, అఫ్రోజ్, సాయిలు, రమేష్, రాములు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# రైతు మహోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

- లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశం...









**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**

రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించనున్న రైతు మహోత్సవం ఏర్పాట్లను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా చేపడుతున్న ఈ రైతు మహోత్సవాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభిస్తారని కలెక్టర్ తెలిపారు. మూడు రోజుల పాటు కొనసాగే ఈ మహోత్సవంలో వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు హాజరై వారు పండించిన ఉత్పత్తులను ప్రదర్శిస్తారని, సహజసిద్ధమైన పద్ధతులలో పంటల సాగు, ఆధునిక యాంత్రీకరణ వినియోగం, అధునాతన వంగడాలు, పసుపు ఆధారిత ఉత్పత్తులు, పరిశ్రమల స్థాపనకు గల అవకాశాలు తదితర అంశాలకు సంబంధించి సుమారు 150 వరకు స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. సాగు రంగానికి ఉపకరించే నూతన ఆవిష్కరణలతో కూడిన అధునాతన పరికరాలు, మేలురకం విత్తనాలను ప్రదర్శిస్తారని అన్నారు. వ్యవసాయం, అనుబంధ విభాగాలు, విశ్వవిద్యాలయాలు, బ్యాంకులు, స్టార్టప్ కంపెనీలు, ఎఫ్పీఓలు, ఇతర ప్రైవేట్ కంపెనీలకు సంబంధించిన స్టాల్స్ ఉంటాయని వివరించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు రైతులకు సాగు రంగంలో అవలంభించాల్సిన ఆధునిక విధానాలు, అధిక దిగుబడుల సాధనకు పాటించాల్సిన పద్ధతులు, పెట్టుబడులను ఎలా తగ్గించుకోవడం, అధిక లాభాలను అందించే పంటలను ఎలా ఎంపిక చేసుకోవాలి తదితర అంశాల గురించి అవగాహన కల్పిస్తారని అన్నారు. ప్రగతిశీల అవార్డు గ్రహీత రైతులు తమ అనుభవాలను తోటి రైతులతో పంచుకుంటారని తెలిపారు. ఇలా విశేష ప్రాధాన్యతతో కూడిన రైతు మహోత్సవ కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు జరిపించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్టాల్స్,వేదిక,షామియానాలు, సిట్టింగ్ ఏర్పాట్లు,తాగునీటి వసతి,పార్కింగ్ తదితర ఏర్పాట్లను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వ్యవసాయ,అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రైతు మహోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట వ్యవసాయ కమిషనరేట్ నుండి హాజరైన ఏ.డీ.ఏ లు హుస్సేన్ బాబు,వినోద్ కుమార్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

# సన్న బియ్యం లబ్ధిదారులతో కలిసి భోజనం చేసిన రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్





**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గౌతంనగర్ లో సన్న బియ్యం లబ్ధిదారుడైన దళిత వర్గానికి చెందిన లింబాద్రి,ఆయన కుటుంబ సభ్యులతో కలిసి రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ శనివారం సన్న బియ్యంతో వండిన అన్నంతో సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారుడిని,కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుండడం పట్ల లబ్ధిదారులు తమ హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, పేద,సామాన్య ప్రజలు కూడా సన్న బియ్యంతో కడుపు నిండా భోజనం చేయాలనే బృహత్తర సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు ప్రతీ నెల ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తుండడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయంతో నిరుపేదల్లో ఎంతో సంతోషం వ్యక్తం అవుతోందని అన్నారు. సన్న బియ్యం లబ్ధిదారుడు లింబాద్రి, అతని కుటుంబంతో కలిసి సహపంక్తి భోజనం చేయడం తనకు ఎంతో సంతృప్తి కలిగించిందని అన్నారు. సన్న బియ్యం పంపిణీ చేయాలని సాహసోపేత నిర్ణయం తీసుకుని విజయవంతంగా అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు ఈ సందర్భంగా మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ అభినందనలు ప్రకటిస్తూ,హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన చంద్రశేఖర్ కాలనీలోని 31వ నెంబర్ రేషన్ దుకాణాన్ని సందర్శించి,లబ్దిదారులకు స్వయంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారిణి నిర్మల,జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి,జిల్లా పౌర సరఫరాల శాఖ డీ.టీ నిఖిల్,రేషన్ డీలర్ గంగామణి, డివిజన్ ఇంచార్జ్ షాకిర్,రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయసేవల విస్తృతిలో న్యాయవాదుల అమోఘం










**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**

జిల్లా న్యాయసేవాధికార సంస్థ నిర్వహించిన ప్రతి కార్యక్రమంలో న్యాయావాదులు పోషించిన,సహకరించిన పాత్ర అమోఘమని సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి అన్నారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ జిల్లాకోర్టు ప్రాంగణంలోని సమావేశపు హాల్ లో బార్ అధ్యక్షుడు మామిల్ల సాయరెడ్డి అధ్యక్షత ఏర్పాటు చేసిన వీడ్కోలు సమేవేశంలో ఆమె మాట్లాడారు. ఉద్యోగరీత్యా బదిలీపై వచ్చానని,బదిలీపై వెళుతున్నానని వృత్తిరీత్యా పదవికి న్యాయం చేశామా లేదా అనేదే ప్రధానమని ఆమె తెలిపారు. న్యాయసేవ సంస్థ తరపున న్యాయసేవలు కక్షిదారులకు అందించడంలో అగ్రభాగాన నిలిచామని ఆమె పేర్కొన్నారు. బార్ ప్రధాన కార్యదర్శి మానిక్ రాజు మాట్లాడుతూ న్యాయవాదుల ప్రయోజనాలు ప్రణంగాపెట్టి లోక్ అదాలత్ లను విజయవంతం చేయడంలో క్రీయాశీలక భూమిక పోషించామని తెలిపారు. బదిలీపై వెళుతున్న జడ్జి పద్మావతి కి అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి లు శాలువా,మెమోంటోతో వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షుడు సాయరెడ్డి ప్రసంగిస్తూ జడ్జిలు బదిలీపై ఉద్యోగరీత్యా వచ్చినప్పుడు ,బదిలీపై వెళుతున్నప్పుడు బార్ గౌరవనీయంగానే చూసుకుని వీడ్కోలు చెప్పే సంప్రదాయంలో పొరపాటుకు తావు ఇవ్వలేదని తెలిపారు. కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు దిలీల్,సంయుక్త కార్యదర్శి ఝాన్సీరాణి, కోశాధికారి నారాయణ దాసు,లైబ్రరీ కార్యదర్శి శ్రీమాన్ ,న్యాయవాదులు పాల్గొన్నారు